555) యదుకులకాంభోజి

ప॥ తను నేమి సేసితినే తానేల తమకించీనే। యెనయగా నూరకున్న దిదే నా నేరమా॥

చ॥ తగుల నాడిన దాన దలవంచు కుండ నైతి। నగితి నింతేపో నా నేరమీ।
మొగము చూచిన దాన మోనము గైకొన నైతి। అగపడి లోనైన దదే నా నేరమీ॥

చ॥ యింటికి వచ్చిన దాన నే మైనా గొసరనైతి। నంటున నే నుంటి నది నా నేరమీ।

*************************************************************************************************



అంటిన దాన నేనట్టె చెనక నైతి। వొంటి మొగ మోటల నేనున్నదే నా నేరమీ॥

చ॥ నెమ్మది గూడిన దాన నిజబా సడుగ నైతి। నమ్మితి నేనిదియె కా నా నేరమీ।
వుమ్మడి శ్రీవేంకటేశు డొగి నిట్టె నన్ను గూడె। సొమ్మల మైమఱచి నే జొక్కినదే నేరమీ॥